## విలేకరులు కావలెను

భారత్ రిపోర్టర్
RNI.APTEL/16364/2023 తెలుగు దినపత్రిక
BHARATH REPORTER

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:

**7668886666**



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్

RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక

BHARATH REPORTER

BHARAT REPORTER
RNI.APTEL/2023/88573
TELUGU DAILY NEWS PAPER

అనంతపురం - సంపుటి : 01 సంచిక : 315 ఎడిటర్.. కొట్లపల్లి ఫాజియా పేజిలు : 08, వెల . రూ. 2/- బుధవారం - 02 - జూలై - 2025


## రేపే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తా


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు 'ను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు 'ను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే.తాజాగా మరోసారి మిగతా 2లో

## భారత్‌తో సరిహద్దు సమస్యపై చర్చించేందుకు సిద్ధం

భారత్‌తో ఉన్న సరిహద్దు సమస్య చాలా 'కాంప్లికేటేడ్' అని, దాన్ని పరిష్కరించడానికి చాలా టైం పడుతుందని చైనా పేర్కొంది



భారత్‌తో ఉన్న సరిహద్దు సమస్య చాలా 'కాంప్లికేటేడ్' అని, దాన్ని పరిష్కరించడానికి చాలా టైం పడుతుందని చైనా పేర్కొంది. అయితే సరిహద్దును నిర్ణయించేందుకు, మిగతా 2లో

## టెహ్రాన్‌కు ఇచ్చేదేమీ లేదు.. మాటలూ లేవు

ఇరాన్ అణు కార్యక్రమం నుంచి బయటకు వస్తే వాషింగ్టన్ నుంచి భారీ మొత్తంలో నజరానాలు అందుతాయన్న వార్తలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొట్టిపారేశారు.



ఇరాన్ అణు కార్యక్రమం నుంచి బయటకు వస్తే వాషింగ్టన్ నుంచి భారీ మొత్తంలో నజరానాలు అందుతాయన్న వార్తలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొట్టిపారేశారు. మిగతా 2లో

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే
## ఏపీ అభివృద్ధి సాధ్యం



- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు.
- కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

విజయవాడ: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో మిగతా 2లో

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా
# రాజీ పడలేదు

వైఎస్ జగన్ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ యువజన విభాగం ప్రతినిధులతో సమావేశమయ్యారు.

ఈ భేటీలో యువజన విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, యువజన విభాగం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాలు అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం రాజకీయాల్లో ఎంతో ముఖ్యమనిది మాజీ సీఎం జగన్ అన్నారు.

అందుకు సోషల్ మీడియా ను విస్తృతంగా ఉపయోగించాలని వైసీపీ యువ విభాగానికి సూచించారు.

ఈ నేపథ్యంలో రాజకీయంగా ఇబ్బందులు వచ్చిన తాను ఎప్పుడు రాజీపడలేదు అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు.

**ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం రాజకీయాల్లో ఎంతో ముఖ్యం**

**సోషల్ మీడియా ను విస్తృతంగా ఉపయోగించాలి**

**"యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది.**

**విలువలు విశ్వసనీయతకు పెద్దపీట వేశా**




వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ యువజన విభాగం ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ భేటీలో యువజన విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, యువజన విభాగం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాలు అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మిగతా 2లో

## నాపై తప్పుడు కేసు..
## దేవుడు చూస్తూ ఊరుకోడు



- లిక్కర్ స్కాం కేసు ఎదుర్కొంటున్న వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- తప్పుడు కేసులో తనను అక్రమంగా ఇరికించారని మీడియా ముందు వాపోయారాయన.
- ఈ సమయంలో పోలీసులు ఆయనతో దురుసుగా ప్రవర్తించారు.

విజయవాడ: లిక్కర్ స్కాం కేసు ఎదుర్కొంటున్న వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

## సంక్షేమానికి నిజమైన అర్థం..
# వైఎస్ జగన్ పాలన

**వైఎస్సార్‌సీపీ.. మైనారిటీ సంక్షేమం**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పట్టిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యంమన్నారు.



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి మిగతా 2లో

## డిజిటల్ ఇండియాకు
## నేటికి 10 సంవత్సరాలు



డిజిటల్ ఇండియా కార్యక్రమం నేటితో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.

ఈ కార్యక్రమం 2015 జూలై 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు.

డిజిటల్ ఇండియా కార్యక్రమం నేటితో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమం మిగతా 2లో

## అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి
# క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం

**50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి**

అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ

అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేశ్



సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మిగతా 2లో

## గాంధీజీ, అంబేద్కర్ ఆశయలకు
## స్ఫూర్తిగా ముందుకు సాగాలి



- గాంధీ అంబేద్కర్ రాజ్యాంగ హక్కుల కోసం రాహుల్ గాంధీ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.
- మండలం పరిధిలోని మల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో

## బనకచర్లపై కేంద్ర
# నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**క్షతగాత్రులను పరామర్శించే తీరిక లేదా?**

**చికిత్సలో "గోల్డెన్ అవర్" కీలకం**

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు కు అనుమతులు ఇవ్వలేమని కేంద్రం ఏపీకి తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే.

కంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు స్వాగతించారు.

కేంద్ర జలసంఘం, ప్రాజెక్టు గోదావరి నదీ జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించకుండా బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ, నాయకులు ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని, అటు కేంద్ర ప్రభుత్వాన్ని పూర్తి వివరాలు, ఆధారాలతో నిలదీయడం వల్లే కేంద్రం దిగివచ్చిందని పేర్కొన్నారు.



బనకచర్ల పేరిట తెలంగాణ గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టు అని తెలియజేశారు. తెలంగాణ నీటి హక్కులకు అన్యాయం చేసే విధంగా రూపొందించిన బనకచర్ల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిలిపివేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలియజేస్తున్నామన్నారు హరీష్ రావు.

బనకచర్ల పేరిట తెలంగాణ గోదావరి జలాలను అక్రమంగా తరలించుకు పోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టు అని తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు కు అను మతులు ఇవ్వలేమని కేంద్రం ఏపీకి తేల్చి చెప్పిన మిగతా 2లో

## చంద్రబాబు, పవన్ కు
# బుద్ధి చెప్పాలి



- వక్ఫ్ చట్టంపై టీడీపీ, జనసేన వైఖరిని తప్పుబట్టిన ఒవైసీ
- ఏపీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపు
- ముస్లింల హక్కులను బాబు, పవన్ కాలరాస్తున్నారని ఆరోపణ మిగతా 2లో

# రేపే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తా



ట్రంప్ మాటలు ఉత్తివే.. ఫోన్ సంభాషణ వేళ నేను అక్కడే ఉన్నా ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్‌లో వాన్స్ పాక్..భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని.. కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్..భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. పాక్ కారణంగా దేశం ఇటీవల వరుసగా ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా అభివర్ణించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి చెందడాన్ని చూడలేకే అక్కడ పర్యాటకాన్ని దెబ్బతీయాలనే కుట్రతో ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడ్డారని అన్నారు. అటువంటి ఉగ్రవాదులను పాక్ పోషిస్తూ.. వారికి ఆర్థిక సహాయం అందిస్తోందని మండిపడ్డారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుగట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారని.. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని జైశంకర్ అన్నారు.

## భారత్‌తో సరిహద్దు సమస్యపై చర్చించేందుకు సిద్ధం

బోర్డర్ ప్రాంతాల్లో శాంతిని మెయింటైన్ చేయడానికి చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) సమావేశం కోసం చైనా వెళ్లిన సమయంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి డాంగ్ జున్ ఇటీవలే సమావేశమైన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగానే సరిహద్దు సమస్యల పరిష్కారం దిశగా ఇరుదేశాలు అడుగులు వేయాలని రాజ్‌నాథ్ ప్రతిపాదించినట్లు సమాచారం. ఇదే విషయం చెప్పిన చైనా విదేశాంగ శాఖ.. ఇప్పటికే ప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి, అలాగే సరిహద్దు సెటిల్‌మెంట్ కోసం రాజకీయ పరిమితిలు, మార్గదర్శకాలకు ఇరుదేశాలు అంగీకారం తెలిపాయని వెల్లడించింది. అయితే సరిహద్దును నిర్ధారించడం కొంత క్లిష్టమైన వ్యవహారమని, కాబట్టి దీనికి కొంత టైం పడుతుందని తెలిపింది.

## టెహ్రాన్‌కు ఇచ్చేదేమీ లేదు.. మాటలూ లేవు

ఈ మేరకు ఆయన సోషల్‌మీడియా ట్రూత్‌లో స్పందించారు. "ఇరాన్‌కు నేను ఏమీ ఆఫర్ చేయడంలేదని ఆ బోగస్ డెమోక్రాట్ సెనెటర్ క్రిస్ కూన్స్‌కు చెప్పండి. వారికి బిలియన్ల డాలర్లు ఇచ్చి బాంబు తయారీకి జేసీపీవోఏ ఒప్పందంలా చేయను. ఇరాన్ అణు కేంద్రాలను నాశనం చేసిన నాటి నుంచి చర్చలు కూడా జరపలేదు" అని పోస్టు చేశారు.తమతో దౌత్య పరమైన చర్చలు మొదలు కావాలంటే భవిష్యత్తులో మరే దాడి చేయమని అమెరికా హామీ ఇవ్వాలి అని ఇరాన్ విదేశాంగశాఖ సహాయ మంత్రి మాజిద్ తక్త్ రావంచి డిమాండ్ చేశారు. చర్చలను పునరుద్ధరించాలని ట్రంప్ కార్యవర్గం మధ్య వర్తుల ద్వారా సందేశం పంపిందని బీబీసీకి ఆయన వెల్లడించారు.జూన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేపట్టిన నాటి నుంచి అమెరికా-ఇరాన్ మధ్య అణు కార్యక్రమంపై చర్చలు జరుగుతున్నాయి. ఇక టెల్ అవీవ్ దాడులకు టెహ్రాన్ క్షిపణులతో సమాధానం చెప్పింది. జూన్ 21వ తేదీన అమెరికానే నేరుగా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసి ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగింది.పౌర అవసరాల కోసం అణు విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేందుకు ట్రంప్ కార్యవర్గం సిద్ధమవుతోందని సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది. దీంతోపాటు బ్యాంకుల్లో సీజ్ చేసిన ఆ సంస్థ సొమ్ములు కూడా రిలీజ్ చేయించాలని భావిస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 13న ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయడంతో అమెరికా-ఇరాన్ మధ్య ఒమన్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న అణుచర్చలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా కూడా మూడు అణుస్థావరాలపై దాడి చేయడంతో ఇప్పుడు చర్చలకు ఇరాన్ సుముఖత వ్యక్తం చేయడం లేదు. మరోవైపు ఇదంతా మీడియా తప్పుడు ప్రచారం అని ట్రంప్ పేర్కొన్నారు. 30 బిలియన్ డాలర్లు ఇవ్వడం అనే ఐడియానే ఎప్పుడూ వినలేదన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

విజయవాడ: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు.పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పని చేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు.ఇప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు.

## చట్ట ప్రకారం ఆ డీఎస్పీపై చర్యలు తీసుకునేవరకు వదిలేది లేదు

పరిస్థితుల్లో వదిలేది లేదని తెదేపా నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.అతడి పేరు తమ నాయకుడు లోకేశ్ రెడ్‌బుక్‌లో ఉందన్నారు. తాడిపత్రిలో చైతన్య పోలీసు అధికారిగా ఉండి ప్రజలు, తెదేపా కార్యకర్తలను వేధింపులకు గురి చేశారని ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామని తెలిపారు.డీఎస్పీ చైతన్యను వదిలేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుమూరి బాపిరాజు తనకు ఫోన్ చేశారన్నారు.

## నాపై తప్పుడు కేసు.. దేవుడు చూస్తూ ఊరుకోడు

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పుడు కేసులో తనను అక్రమంగా ఇరికించారని మీడియా ముందు వాపోయారాయన. ఈ కేసులో సిట్ కస్టడీకి తరలించే క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సమయంలో పోలీసులు ఆయనతో దురుసుగా ప్రవర్తించారు."నాపై తప్పుడు కేసులు పెట్టారు. అన్నింటికీ కాలం సమాధానం చెబుతుంది. దేవుడు చూస్తూ ఊరుకోడు" అని అన్నారాయన. ఆ సమయంలో పోలీసులు ఆయన్ని బలవంతంగా వాహనం ఎక్కించే ప్రయత్నం చేశారు. కాగా, ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు నేటి(జులై 1వ తేదీ) నుంచి చెవిరెడ్డితో పాటు వెంకటేష్ నాయుడిని సిట్ మూడు రోజులపాటు విచారించనుంది.విచారణకు ముందు జిల్లా జైలు నుంచి చెవిరెడ్డిని అక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం విచారణ నిమిత్తం సిట్ కార్యాలయానికి తరలించారు.ఏపీ లిక్కర్ స్కాం కేసులో నేడు సిట్ విచారణకు హాజరయ్యే ముందు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరోసారి హల్ చల్ చేశారు.

## గాంధీజీ, అంబేద్కర్ ఆశయలకు స్ఫూర్తిగా ముందుకు సాగాలి

గాంధీ అంబేద్కర్ రాజ్యాంగ హక్కుల కోసం రాహుల్ గాంధీ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలం పరిధిలోని మల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. శాంతియుతంగా పోరాడి సాధించికున్న స్వాతంత్రదేశానికి మార్గనిర్దేశం చూపుతూ భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా దేశపౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, అవకాశాలు కల్పిస్తూ ఈ దేశానికి ఒక మార్గ నిర్దేశం చేశారని అన్నారు. గాంధీ సిద్ధాంతాన్ని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ సంరక్షణ యాత్ర మొదలు పెట్టారన్నారు.

## చంద్రబాబు, పవన్ కు బుద్ధి చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ బోర్డు చట్టం విషయంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు అనుసరించిన వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను ఓడించి తీరాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టాన్ని వైసీపీ స్పష్టంగా వ్యతిరేకించిందని, అయితే టీడీపీ, జనసేన పార్టీలు మాత్రం దానికి మద్దతు పలికాయని ఒవైసీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా ఈ చట్టాన్ని అమలు చేసిందని ఆయన మండిపడ్డారు. ఈ చట్టానికి మద్దతివ్వడం ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీల మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై కూడా ఒవైసీ విమర్శలు చేశారు. చంద్రబాబు పదేపదే అమరావతి గురించి మాట్లాడుతున్నారని, కానీ రాజధాని నిర్మాణ పనుల్లో ఎందుకు వేగం పెంచడం లేదని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితం అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి పార్టీలకు, నాయకులకు స్థానిక ఎన్నికల నుంచే ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమిని ఓడించాలని ఆయన స్పష్టం చేశారు.

# రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని మాజీ సీఎం జగన్ అన్నారు.అందుకు సోషల్ మీడియా ను విస్తృతంగా ఉపయోగించాలని వైసీపీ యువ విభాగానికి సూచించారు. యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలక మైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అన్నారు. ఈ తరుణంలో ఎన్ని కష్టాలు వచ్చినా.. విలువలు విశ్వసనీయతకు పెద్దపీట వేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయంగా ఇబ్బందులు వచ్చిన తాను ఎప్పుడు రాజీపడలేదు అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువ విభాగ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు."యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. వాళ్లందరిచేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసే పోటీచేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు. ఎన్నికష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం అనేది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే.. మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్నవారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి. మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీచేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి, ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి అని వైఎస్ జగన్ సూచించారు. ఈ భేటీలో యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు హాజరయ్యారు.మాట్లాడారు. సిగాచి ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడం బాధాకరం. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 147 మంది ఉన్నారు. ప్రమాదం నుంచి 57 మంది బయటపడ్డారు.

# బనకచర్లపై కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు స్వాగతించారు. కేంద్ర జలసంఘం, ప్రాజెక్టు గోదావరి నదీ జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పును పరిశీలించకుండా బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ, నాయకులు ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని, అటు కేంద్ర ప్రభుత్వాన్ని పూర్తి వివరాలు, ఆధారాలతో నిలదీయడం వల్లే కేంద్రం దిగివచ్చిందని పేర్కొన్నారు. ఇది తమ పార్టీతోపాటు తెలంగాణ ప్రజల విజయం అని అన్నారు. బనకచర్ల పేరిట తెలంగాణ గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టు అని తెలియజేశారు. తెలంగాణ నీటి హక్కులకు అన్యాయం చేసే విధంగా రూపొందించిన బనకచర్ల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిలిపివేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలియజేస్తున్నామన్నారు హరీష్ రావు.కాగా పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి నదీ జల వివాదాల ట్రిబ్యునల్ అవార్డు పరిశీలించాల్సి ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. కేంద్ర జలసంఘం తో సంప్రదింపులు జరపడం అత్యవసరమని స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు %+ఔణు% తీర్పును ఉల్లంఘించినట్లవుతుందని ఫిర్యాదులు వచ్చాయ ఏపీకి తెలియజేస్తూ.. అనుమతులు ఇవ్వలేమని తెలిపింది.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు లో పాశమైలారంలోని సీగాచి కెమికల్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలిన ప్రమాదంలో 14 మంది చనిపోగా..మరో 35 మంది ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. అయితే బీఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రమాద స్థలాన్ని పరిశలించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలపై హరీష్ రావు ఫైర్ అయ్యారు."పొరుగు రాష్ట్ర మీడియా సంస్థకు ఏదో అయ్యిందని.. డిప్యూటీ సీఎంతో సహా.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు... క్షణాల్లో అక్కడ వాలిపోయారని, ఇవాళ పాశమైలారంలో ప్రమాదం జరిగి అమాయక కార్మికుల ప్రాణాలు పోయి.. ప్రాణాలతో ఉన్నారో లేదో తెలియక మరికొందరు కార్మికుల కుటుంబాలు కన్నీరు పందుతోంటే.. ఆర్తనాదాలు ఆకాశాన్ని అంటుతోంటే... అధికార పార్టీ నుంచి ఏ ఒక్కరు అటువైపు పోలేదు. అంటే బడాబాబులు ముఖ్యం కానీ.. పేద కార్మికులను సర్కారు పట్టించుకోదా..?" అని మండిపడ్డారు. ఏ ఒక్క కాంగ్రెస్ నేతకు ఇంత ప్రమాదం గురించి సమాచారం ఇంకా అందలేదా అని ఎద్దేవా చేశారు. గాయపడిన వారిని కార్పొరేట్ ఆసుపత్రులకు ఎందుకు తరలించ లేదని, వారికి మెరుగైన వైద్యం ఎందుకు అందించలేదని మండిపడ్డారు. బాధిత కుటుంబాలను ఓదార్చిన హరీష్ రావు, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు గోల్డెన్ అవర్ కీలకమని మొదటి గంటలో చికిత్స అందిస్తే ప్రాణ నష్టం తగ్గించవచ్చని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.కానీ సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో సహాయక చర్యలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. సోమవారం పటాన్ చెరు బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ లతో కలిసి సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు.

# సంక్షేమానికి నిజమైన అర్థం.. వైఎస్ జగన్ పాలన

సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అ్యధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ మైనారిటీ విభాగం ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగాల అ్యధ్యక్షులతో పాటు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యమన్నారు. మన పార్టీకి నిజమైన బలం కార్యకర్తలేనని.. మన నాయకుడు వైఎస్ జగన్ శక్తి కూడా కార్యకర్తలేనని.. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించిందన్నారు."వైఎస్ జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పాలనలో డెలివరీ మెకానిజం డెవలప్ చేయడంతో పాటు, విద్య, వైద్యం వంటి కోర్ సెక్టార్స్‌ను ప్రతి గడపకు తీసుకెళ్ళారు. రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడిపించేందుకు, ఏమేం చేయాలో ఆలోచించి, వాటిని అమలు చేశారు. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది" అని సజ్జల పేర్కొన్నారు.

అడ్డుకుంటూ.. అరాచకం:

మరో వైపు జగన్ ప్రజాదరణ నానాటికి మరింత పెరుగుతోంది. ఆయన ఎక్కడికి వెళ్లినా, స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనలు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఇటీవల పలు ఆంక్షలతో జగన్ పల్నాడు జిల్లా పర్యటన అడ్డుకోవాలని చూస్తే, సాధ్యం కాలేదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేసులు పెట్టి ఎలాగైనా కట్టడి చేయాలని చూస్తున్నారు. పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ:

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసే ధోరణితో పని చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపే తప్పుడు సంప్రదాయానికి ఈ ప్రభుత్వం నాంది పలుకుతోంది. అయితే ఆ కేసులు ఎదుర్కొనే సత్తా మన నాయకుడికి ఉంది. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఒక్క పథకం కూడా అమలు చేయకున్నా, లక్షల కోట్ల అప్పు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ.. మైనారిటీ సంక్షేమం

ఎన్నికలు ఎప్పుడొచ్చినా, మనం ధీటుగా ఎదుర్కోగలం. మనం సంస్థాగతంగా ఇంకా బలపడాలి. పార్టీ నెట్‌వర్క్ అనేది కేంద్ర కార్యాలయం నుంచి గ్రామస్థాయి వరకు వెళ్ళాలి. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18 లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలం. అలాగే మన పార్టీపై అదే పనిగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ధీటుగా ఎదుర్కోగలగుతాం.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం గతంలో ఏనాడూ లేని విధంగా గత ప్రభుత్వంలో కొనసాగింది. మన పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షాన నిలబడింది. ఇక ముందు కూడా అలాగే ఉంటుంది. అందుకే ఎన్నికలు ఎప్పుడొచ్చినా మైనారిటీలంతా మన వెంటే ఉండేలా, మీరంతా కృషి చేయాలి. చొరవ చూపాలి. ఇంకా వైఎస్సార్‌సీపీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన విషయాన్ని ముస్లింలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్న సజ్జల.. పార్టీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమం కోరుకుంటుందని స్పష్టం చేశారు.రాష్ట్రాన్ని భారీగా లూటీ చేసి, ఏటీఎంలా మార్చి దోచేసుకుందని ఆరోపించారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీ అర్వింద్, బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిలతో కలిసి అమిత్‌షా ప్రారంభించారు. పసుపు రైతులతో మాట్లాడారు. పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. రైతు మహా సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.'రాష్ట్రంలో అధికారం మారినప్పటికీ అవినీతి మారలేదు. బీఆర్ఎస్ చేసిన అవినీతిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేసులు నమోదు చేయడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించి అవినీతికి పాల్పడుతోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలి. ఆపరేషన్ సిందూర్‌కు ఆధారాలు చూపించాలంటూ రాహుల్‌బాబా ఏవేవో పిచ్చి ప్రశ్నలు వేస్తున్నాడు. మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో పాకిస్థాన్‌కు భారత్ తడాఖా ఏంటో చూపించింది. పదేళ్లలో మూడుసార్లు ఆ దేశంపై దాడి చేసింది. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేశాం. యూరి, పుల్వామా, పహల్‌గామ్ దాడులకు ధీటైన బదులు ఇచ్చాం. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లి దాడి చేశాం. అక్కడి ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టింది.

## అమరావతిని దక్షిణాసియాలోనే

# మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం

మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్యాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది. మరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్యాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్యాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్యాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్యాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం.సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎవరూ ఈ విషయంపై అనవసరమైన సమస్యలు సృష్టించొద్దు' అని ఖర్గే స్పష్టంచేశారు. అయితే ఈ వ్యాఖ్యలతో తను పార్టీ హైకమాండ్ కాదనే సంకేతాలను ఆయన ఇచ్చినట్లు పలువురు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ మరోసారి కాంగ్రెస్, ఖర్గేను టార్గెట్ చేస్తూ విమర్శల వర్షం కురిపిస్తోంది.కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఇదే విషయంపై స్పందిస్తూ.. అసలు ఈ హైకమాండ్ ఎవరని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ హైకమాండ్ ఒక భూతం లాంటిది.

# డిజిటల్ ఇండియాకు నేటికి 10 సంవత్సరాలు

2015 జూలై 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు.భారతదేశాన్ని డిజిటల్ శక్తి గా మార్చడం, డిజిటల్ సాంకేతికత ద్వారా పౌరులకు సేవలను అందుబాటులోకి తీసుకు రావడం, డిజిటల్ అసమానతలను తగ్గించడం లక్ష్యంగా ప్రారంభించగా.. అనుకున్నదాని కంటే ఎన్నో రెట్లు డిజిటల్ ఇండియా విజయవంతం అయింది. ఈ 10 ఏళ్లలో డిజిటల్ ఇండియా భారతదేశంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చింది.సరిగ్గా ఈ రోజుతో డిజిటల్ ఇండియా 10 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో.. "ఈ రోజు ఒక చారిత్రాత్మక దినం! పదేళ్ల క్రితం, మన దేశాన్ని డిజిటల్‌గా సాధికారత పొందిన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన సమాజంగా మార్చడానికి డిజిటల్ ఇండియా ప్రారంభమైంది. ఒక దశాబ్దం తర్వాత, లెక్కలేనన్ని జీవితాలను తాకిన, సాధికారత యొక్క కొత్త శకానికి నాంది పలికిన ప్రయాణానికి మనం సాక్షిగా ఉన్నాము. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్పంతో భారతదేశం డిజిటల్ చెల్లింపుల్లో అనేక పురోగతిని సాధించింది. ఆరోగ్యం, విద్య వంటి రంగాలు కూడా ఈ చొరవ నుండి ప్రయోజనం పొందాయి" అని ప్రధాని మోడీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్‌లో వాన్స్ పాక్..భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని.. కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్..భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI.APTEL/2023/88573
BHARATH REPORTER
జనరల్ న్యూస్
బుధవారం - 02 - జూలై- 2025

## తహసిల్దార్ లతో కలెక్టర్ సమీక్ష.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:: జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్ వీసీ హాల్ లో మంగళవారం జి ల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలో ని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ, భారతి పెం డింగ్ దరఖాస్తులు,నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసే కరణ,కొత్త రేషన్ కార్డుల జారీ పై స మీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారం పై అ ధికారులు అప్రమత్తంగా ఉండి ఎ ప్పటి కప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదే శించారు.వరద నివారణ పై తీసు కోవాల్సిన జాగ్రత్తలు,కృష్ణ నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టా ల్సిన చర్యల గురించి మక్తల్, మా గనూరు,కృష్ణా మండలాల తహసీ ల్దార్ల కు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.జిల్లాలోని నదుల ప్ర వాహం మొదటి దశ ఎంత,ప్రమాదస్థాయి ఎంత అనే పూర్తి వివరా లను ఆయా మండలాల తహసి ల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తుల ను వీలై నంత త్వరగా పరిష్కరిం చాలన్నారు.నారాయణపేట కొడం గల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూ సేకరణ పనులు ఎంత వర కు వచ్చాయని, ఇంకా ఎన్ని ఎకరా ల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధి కారులు సమన్వయంతో భూ,సేకరణ ను పూర్తి చే యాలన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షు ణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలాచూడాలని తహా సిల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అ దనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,ఆ ర్డీవో రామచందర్ నాయక్,అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొ న్నారు.

## విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

**-నారాయణపేట జిల్లా అదనపు కలె క్టర్ సంచిత్ గంగ్వార్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:: విద్యార్థిను లు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల ను అధి రో హించాలని,జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.మంగ ళవారం నారాయణపేటలోనిఎస్సా ర్ ఫంక్షన్ హాల్ లో విఐపి సంస్థ నా గేంద్ర స్వామి మనోహర్ రెడ్డి ఆధ్వ ర్యంలో 11మంది మండల టాపర్స్ కు నగదు బహుమతి దుస్తులు అం దజేసి, ఐదు సంవత్సరాల పాటు ఆ ర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి. ఈ. ఓ. గోవిం దరాజు ప్రజాప్రతినిధులుతల్లిదండ్రు లు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం.**



వనపర్తి జిల్లా ప్రతినిధి భారత్ రిపోర్టర్ 1 జులై మంగళవారం శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ 1జులై నుండి 31 జులై వరకు అమల్లో ఉంటుంది కాబట్టి జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయి చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## సీఎంఆర్ ధాన్యం అప్పగింత ప్రక్రియ వేగవంతం చేయాలి

**మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**



వనపర్తి జిల్లా ప్రతినిధి ( భారత్ రిపోర్టర్):మంగళవారం వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం మమ్మలపల్లిలోని రైతు ఆగ్రో ఇండస్ట్రీస్, మరియు కొత్తకోట మండలం శంకరెడ్డిపల్లి గ్రామంలోని కొత్తం ఇండస్ట్రీస్‌లను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సి.ఎస్. జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ (సివిల్ సప్లైస్) బాలు నాయక్ తో కలిసి మిల్లులను తనిఖీలు చేశారు. సీఎంఆర్ డెలివరీల ప్రస్తుత స్థితిని పరిశీలించారు. డెలివరీల ప్రక్రియను



వేగవంతం చేసేందుకు మిల్లు యజమానులతో మాట్లాడి, డెలివరీలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, డెలివరీలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు.నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ డెలివరీలను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఘనంగా మొదటి వార్షికోత్సవం నిర్వహన

డాక్టర్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం ,రక్తదాతల సన్మానం, ఆరోగ్య కార్డుల పంపిణీ



భారత్ రిపోర్టర్ / కుత్బుల్లాపూర్ : బహదూర్‌పల్లిలోని ఎస్.వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తమ మొదటి వార్షికోత్సవాన్ని మంగళవారం డాక్టర్స్ డే పురస్కరించుకొని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి అనంతరం రక్త దానం చేసిన దాతలకు సన్మానం, అలాగే ఫ్యామిలీ హెల్త్ కార్డుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిధులుగాపేట్ బసీరాబాద్ సీఐ శ్రీ విజయ వర్ధన్ , దుండిగల్ ఎస్సై శ్రీనివాస్ రావు హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ విజయ వర్ధన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు స్వచ్ఛందంగా రక్తం దానం చేయడం ఎంతో గొప్పతనం, రక్తదాతలు నిజమైన హీరోలు అన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు మా పోలీసు శాఖ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాము అని అన్నారు డాక్టర్స్ డే సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ టైపు నుంచి డాక్టర్స్ కి శుభాకాంక్షలు చెప్పారు..ఎస్సై శ్రీనివాస్ రావు మాట్లాడుతూఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచే కార్యక్రమాలు మరింత ఎక్కువగా జరపాలన్నారు. ఈ హాస్పిటల్



నిర్వహించిన రక్తదాన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పిటల్ ఎం.డి శ్రీ రామ్ కి అలాగే అంజనిపుత్ర బ్లడ్ సెంటర్ కు అతిథులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ... బాదురుపల్లి హాస్పిటల్ లో అన్ని రకాల వైద్యం చేయడానికి అందుబాటులో ఎంతో అనుభవం ఉన్న డాక్టర్స్ ఉన్నారని తెలియజేశారు గైనకాలజిస్ట్ జనరల్ ఫిజీషియన్ పీడియాట్రిక్ డాక్టర్స్ తో మెరుగైన చికిత్సను పేద ప్రజలకు తక్కువ ధరలో 24/7 అందుబాటులో ఉంటూ వైద్యం చేస్తామని పేర్కొన్నారు ఒక్క సంవత్సరంలోనే 600 ఆపరేషన్లు అందులో మహిళలకు 50 ఫ్రీ డెలివరీ 100 గైనకాలజిస్ట్ ఆపరేషన్స్ చేశామని తెలియజేశారు.. ఇంత ఘనత సాధించినందుకు ఎండి డాక్టర్ శ్రీరామ్ ఆనందం వ్యక్తం చేశారు హాస్పిటల్ యాజమాన్యం పెట్ ఫషీరాబాద్ సీఐ విజయ వర్ధన్ దుండిగల్ శ్రీనివాస్ ఎస్ఐకి శాలువాలతో సత్కరించారు

### పేద కుటుంబాలకు హెల్త్ కార్డ్స్ పంచిన చేసిన ఎస్. వి హాస్పిటల్ యాజిమాణ్యం

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా “ఫ్యామిలీ హెల్త్ కార్డ్” ను ప్రారంభించారు. ఈ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబ సభ్యులకు హాస్పిటల్ సేవల్లో ఒక సంవత్సరం పాటు ఉచితంగా వైద్య సేవలు, శస్త్రచికిత్సలపై డిస్కౌంట్ రేట్స్ ,తదితర వైద్య రాయితీలు అందుబాటులో ఉండనున్నాయని హాస్పిటల్ యాజమాన్యం ప్రకటించింది. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగి, మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం సాధ్యమవుతుందని హాస్పిటల్ మేనేజ్మెంట్ స్పష్టం చేసింది. ఈ ఫ్యామిలీ హెల్త్ కార్డులు మరెంతోమందికి లాభకరంగా మారుతాయని, ఇది నిజంగా ఒక సామాజిక బాధ్యతగా చూడదగ్గ కార్యక్రమమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ దుండిగల్ ఎస్సై శ్రీనివాస్ రావు, ఎస్వీ హాస్పిటల్ ఎం.డి శ్రీరామ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారుల పై విజిలెన్స్- ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ (డీ జీ) కి పిర్యాదు.

**ఒండ్రుమట్టి తరలింపు,అక్రమ అను మతుల పై సమగ్ర విచారణ జరిపిం చాలి? బికోట్లాది రూపాయలప్రభుత్వ సంప దను ప్రైవేటు వ్యక్తుల కు కట్ట బెడు తున్న జిల్లా ఇరిగేషన్ అధికారులు.-విజిలెన్స్-ఎన్ ఫోర్స్ మెంట్ డీజీ కి పిర్యాదు చేసిన బీఎస్పీ జిల్లా అధ్య క్షులు బొదిగెలి శ్రీనివాస్.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్::ధన్వాడ గ్రామములోని పెద్ద చెరువు నుండి అక్రమ ఒండ్రు మట్టి తరలింపు,అక్రమాలపై నారా యణపేట జిల్లా నీటిపారుదలశాఖ (ఇరిగేషన్)అధికారులపై సమగ్ర వి చారణ చేపట్టాలని బహుజన్ స మాజ్ పార్టీ( బీ ఎస్పీ) నారాయణ పేట జిల్లాఅధ్యక్షులు బొదిగెల శ్రీని వాస్ హైదరాబాద్లోని తెలంగాణ రా ష్ట్ర విజిలెన్స్-ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ (డీ జీ) కి పిర్యాదు చేసారు. జిల్లాలో నీటి పారుదలశా ఖలో జరుగుతున్న అవినీతి, అక్ర మ అనుమతులు,ప్రభుత్వ సంప దను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడు తూ,ప్రభుత్వ ఖజానాకు తీవ్రనష్టం కలిగిస్తున్నారని పిర్యాదులో పేర్కొ న్నారు. ప్రభుత్వ అధికారులు గా ఉంటూ ఉద్యేశ్యపూర్వకంగానే ప్ర భుత్వ ఆదాయాని కి నష్టం కలిగి స్తున్నారని,తక్షణమే జిల్లా ఇరిగేష న్,అధికారుల అనుమతులు, లావా దేవీల పై విచారణ జరిపించి చర్యలు తీసు కోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి.

**పంపిణీ కార్యక్రమం అనేది ప్రతి నెల వచ్చే పెన్షన్ పండుగ:-టీడీపీ ఇంచార్జ్. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం:-జనసేన ఇంచార్జ్ బి. లక్ష్మన్న.**



కౌతాళం మండల ( భారత్ రిపోర్టర్): ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి కోసిగి మండలం చింతకుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతూ ముసలివ్వలకు,వికలాంగులకు, లబ్ధిదారులకు పెన్షన్ పంచుతూ వారి కళ్ళల్లో ఆనందం చూశారు.ఇలా ప్రతినెల పెన్షన్ పంపిణీ ఒక పండుగ వాతావరణంలో చేస్తున్న చంద్రబాబు నాయుడు ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పెన్షన్ లబ్ధిదారులుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బి. లక్ష్మన్న ,కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి పల్లెపాడు రామిరెడ్డి , సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న వెంకటేష్ జ్ఞానేష్ తోవి రామకృష్ణ ,వక్రని వెంకటేష్ చింతలగేని నర్సిరెడ్డి ,నాడిగినేని తాయన్న మరియు గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైన్ లో పనిచేసే విద్యుత్తు కార్మికు లు భధ్రత ప్రమాణాలు పాటించా లి.

-ఎస్.ఈ. వెంకటరమణ నారాయణ పేట,



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్::విద్యుత్ కార్మికులు క్షేత్ర స్థాయిలో విద్యుత్ లైన్ పని చేసే స మయంలో ఆర్టిజన్ కార్మికులు భధ్ర త ప్రమాణాలు పాటించాలని స్థాని క ఎస్.ఈ. వెంకటరమణ చెప్పారు. విద్యుత్ భధ్రత వారోత్సవాల సంద ర్భంగా స్థానిక ఎస్.ఈ.కార్యాలయం లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ....విద్యుత్ లైన్ పనులు చే సే కార్మికులు తప్పని సరిగా శిర స్త్రా ణం ధరించి విద్యుత్ పోల్ ఎక్కిచే తి తోడుగులు వేసుకుని పనిచేయా లని ఎస్. ఈ. వెంకటరమణ చెప్పా రు.గ్రామాలలో పని చేసే కార్మికులు తప్పని సరిగా విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎల్.సి.తీసు కునే సమయంలో తప్పని సరిగా ఓ కటి కి రెండు సార్లు ఖచ్చితమైన స మాచారం తో ఎర్త్ రాడ్ తగిలించిన తరువాత పనిచేయాలని ఎమ్.ఎన్ పి. డి. ఈ. శ్రీనివాస్ తెలిపారు. ప్రతి కార్మికుడు విద్యుత్ పనులుచేసే సం దర్భంలో భధ్రత ప్రమాణాలు పాటిం చాలని ఏడి. శ్రీనివాస్ చెప్పారు. కా ర్మికులు లైన్ పనులు చేసే సందర్భం లో సెల్ ఫోన్ లో మాట్లాడవద్దని ఏ. ఈ. మహేష్ గౌడ్ చెప్పారు. విద్యు త్ పనులు చేసే సమయంలో మత్తు పదార్థాలు వాడటం నిషేదమని హే చ్చరించారు. ప్రతి కార్మికుడు భధ్రత ప్రమాణాలు పాటించాలని ఈ సంద ర్భంగా ఎస్.ఈ.వెంకటరమణ చేతు ల మీదుగా భధ్రత పరికరాలు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ. రఫీ, అనిల్ కుమార్, ఫోర్ మెన్ మ ల్లికార్జున్ , ఎల్.ఐ. యాసిన్,సబ్ డి విజన్ కార్మికులు పాల్గొన్నారు.

## కౌతాళం తెదేపా కార్యాలయం నందు ఘనంగా మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య ఘనంగా జన్మదిన వేడుకలు..




కౌతాళం మండల( భారత్ రిపోర్టర్): కౌతాళంటౌన్ తెదేపా కార్యాలయం నందు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా చూడి ఉలిగయ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగినది.ఈ సందర్భంగా కార్యాలయం నందు కేక్ కట్ చేస్తూ సంబరాలు చేసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామంత్రాలయం తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి. కుమారులు రాకేష్ రెడ్డి,కౌతాళం సొసైటీ బ్యాంకు ఛైర్మన్ వెంకటపతిరాజుమాజీ ఎంపీటీసీ,సౌద్రి బసవరాజు,కాత్రికి చంద్ర బదినేహాళ్ సొసైటీ బ్యాంకు ఛైర్మన్ మారెప్ప యువ నాయకులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు పాల్గొనడం జరిగినది. అదే విధంగా హాల్వి సిద్దప్ప జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామలింగ అన్న, కురువ వీరేష్,డా” రాజానందు,ముకన్న,గిరి, తిక్కయ్య అన్న,మల్లయ్య, జనసేన రామాంజినేయులు,నరసింహ,శ్రీధర్, రసూల్,సన్నప్ప,మల్లేష్ పూజారి,చిన్న సిద్దయ్య, కాసుల నరసయ్య,శివ,గోపాల్, కకమ్ రామాంజినేయులు,అమ్మువలి,బద్రి, నరసప్ప,ఎరిగేరి బసవరాజు,గిడ్డయ్య, లింగేష్ మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI.APTEL/2023/88573
తెలుగు దినపత్రిక
BHARATH REPORTER


## పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ములుగు

### జిల్లా నాయకుడు భూక్య జంపన్న.



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ఇటీవలే కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాదులోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.వారితోపాటు బి ఆర్ ఎస్ నాయకులు పురుషోత్తం రాజ్ కుమార్ వినయ్ రమేష్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం మండలం

## బాధేనేహాల్ గ్రామానికి చెందినజనసేన పార్టీ కార్యకర్తకు

### 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న.

### జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న.



-కౌతాళం మండల ( భారత్ రిపోర్టర్): కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం కౌతాళం మండలం బదినే హాల్ గ్రామం జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎర్రి స్వామి కు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న. జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎర్రి స్వామి కి యాక్సిడెంట్ అయిన విషయం తెలుసుకున్న మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్ బి లక్ష్మన్న బదినే హాల్ గ్రామంలో ఎర్రి స్వామి ఇంటికి వెళ్లి ఎర్రి స్వామిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఆయనకు తగిలిన గాయాలను చూసి పరామర్శించి మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న ధైర్యం చెప్పారు . ఆయన కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం చెప్పారు. ఎలా యాక్సిడెంట్ అయింది వివరాలు అడిగి తెలుసుకున్నారు, టూవీలర్ మీద వెళుతూ స్కిడ్ అయి కిందపడ్డాడు. చేతులకు కాళ్లకు రక్త గాయాలయ్యాయి. ముఖమంత కూడా రక్త గాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని ఎర్రి స్వామి తన ఇంటికి వచ్చాడు. మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బిలక్ష్మన్న తో పాటు పెద్ద కడ బూర్ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ బజారి ( అబ్రహం), జాలావడి శీను గూడా ఎర్రి స్వామిని పరామర్శించి ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## జులై 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి.ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ.



ములుగు :ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ఈ నెల 4 వ తేదీన హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటున్న సభకు ములుగు జిల్లా నుండి అధిక సంఖ్యలో వెళ్లేందుకు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ టీపీసిసి ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో జిల్లా కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిములుగు జిల్లాలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు మహిళ నాయకులు సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమావేశం ఏర్పాటు చేశారుఈ సమావేశంలో టీపీసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు వివిధ మండలాల అధ్యక్షులతో పాటు,యూత్ నాయకులు,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలి మంథని సిఐకి విద్యార్థి సంఘాల నాయకుల వినతి




మంథని, జులై 01, భారత్ రిపోర్టర్: పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంథని సీఐ బి. రాజుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులు, ఆటోలు, టాటా మ్యాజిక్ లాంటి వాహనాలు పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేయడం జరుగుతుందని ఆరోపించారు. ఒక్కోక్క ఆటోలో, టాటా మ్యాజిక్ వాహనాల్లో మోతాదుకు మించి అధిక సంఖ్యలో పిల్లలను ఎక్కించుకొని రవాణా చేయడం జరుగుతుందని అసహనం వ్యక్తం చేశారు. వాహనాల నిర్వహణ బాధ్యత విద్యా సంస్థల యాజమాన్యాలదే అయినప్పటికీ, వాహనాల ఫిట్నెస్ విషయంలో మాత్రం అజాగ్రత్త వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిట్నెస్ లేని వాహనాలను ఉపయోగించి అధిక సంఖ్యలో విద్యార్థులను రవాణా చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై వెంటనే రవాణా శాఖ, విజిలెన్స్ సంబంధిత అధికారులతో పాటు పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ విషయంపై మంథని సీఐ బి. రాజు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పాల్గొన్నారు.

## మంథని ఐసీడీఎస్ అధికారులకు అంగన్వాడీల సమ్మె నోటీస్



మంథని, జులై 01, భారత్ రిపోర్టర్: పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ఐసిడిఎస్ అధికారులకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. జులై 9న జరిగే అఖిల భారత సమ్మెలో మంథని ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. జ్యోతి, సిఐటియు జిల్లా నాయకుడు బూడిద గణేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానం ఉండాలని డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం వల్ల అంగన్వాడీలు సమస్యలపై అడిగే హక్కును కూడా కోల్పోతారని, చట్టబద్ధ సౌకర్యాలకు అంగన్వాడీలను దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో అంగన్వాడీలు పాల్గొనడం ద్వారా హక్కులను కాపాడుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## "గ్రామ అభివృద్ధికి పాటు కోసం గ్రామ సభ"




కౌతాళం మండల( భారత్ రిపోర్టర్):కౌతాళం మండలం కౌతాళం గ్రామం నందు ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వరంలో సర్పంచ్ యస్. పాల్ దినకర్. అధ్యక్షతన మరియు పంచాయతీ కార్యదర్శి జి. ప్రకాశం ప్రభుత్వ అధికారుల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జూలై 1 వ తేదీ మంగళవారం రోజున "గ్రామ సభ" ఏర్పటు చేయడం జరిగింది. ఈ సభ లో గత సంవత్సరంలో జరిగిన పనుల మరియు ఎన్ ఆర్ జిస్ నిధుల కేటాయింపు గురించి మరియు రాబోయే రోజుల్లో జరగబోయే పనుల గురించి చర్చించడం జరిగింది. మరియు ఆరోగ్యశాఖ అధికారి ద్వార ఆరోగ్యపరమైన సూచనలు వినివించడం,శానిటేషన్, ప్రభత్వపరంగా వస్తున్న పథకాలు అమలు విధానం గురించి చర్చించడం, నీటి సమస్య , వివిధ రకాల సమస్యల గురించి చర్చించడం.జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, వివిధ సంబంధించిన అదికారులు , మెడికల్ ఆఫీసర్లు, జూనియర్ సహాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు.

### డాక్టర్ వంశీకృష్ణ నోడల్ ఆఫీసర్,డాక్టర్ రాజశేఖర్ మెడికల్ ఆఫీసర్



వీపనగండ్ల ( భారత్ రిపోర్టర్):మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు ఆషాఢే మరియు నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యముగా సీసనల్ వ్యాధుల పై అవగాహన కలిపిస్తూ డ్రైడే కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం చాలా పకడ్బందీగా నిర్వహించాలని దీని ద్వారా డెంగ్యూ, మలేరియా,చికుంగున్యా,మెదడువాపు నివారించవచ్చని వారు ఉన్నారు అదేవిధంగా త్రాగే నీరు కలుషితం కాకుండా కాచి చల్లార్చి తాగాలని సూచించారు. అదేవిధంగా ఎమర్జెన్సీ సమయంలో గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు మరియు విధుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యముగా మాత,శిశు సంరక్షణ గురించి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, గవర్నమెంటు ఆసుపత్రి ప్రసవాల విషయంలో వారి వెంటే ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు,గర్భవతుల నమోదు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హేమవర్ధన్,శ్వేత,కరుణశ్రీ, కవిత,దయామణి సిహెచ్ఓ కలమ్మా, విజయకుమారి హెచ్ ఎస్ రాఘవేందర్ డీఈవో రాములు హెల్త్ అసిస్టెంట్ లు ఏఎన్ఎం లు , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు నియోజకవర్గానికి భారీ నిధుల మంజూరు హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ



ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్) ములుగు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్. హర్షం వ్యక్తం చేసినఈ సందర్భంగా శానబోయిన అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సీతక్క కు ధన్యవాదాలు తెలుపుతూరాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలో పలు దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరి చేయించిన మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరైననట్లుగతంలో ఎన్నడు లేని విదంగా మంత్రి సీతక్క కృషి తో ములుగు నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు దూసుకుపోతుందని,ములుగు నియోజకవర్గంలో రోడ్లు,మౌలిక సదుపాయాలు,దేవాలయాల నిర్మాణం, అభివృద్ధికి, మొత్తం సమగ్ర అభివృద్ధికి మంత్రి సీతక్క ప్రణాళికలు రూపొందించారని, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు-సీతక్క మరియు కొండా.సురేఖ కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన హర్షం వ్యక్తం చేశారు.సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1.42 కోట్లు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారని,గోవిందరావు పేట మండలం బుస్సాపూర్ జానకి రామాలయానికి రూ.12 లక్షలు, కొత్తగూడ మండలం గుంజేడు లోని ముసలమ్మ ఆలయానికి రూ. 50 లక్షలుములుగు మండలం జగ్గన్నపేట పుట్టా మల్లిఖార్జున స్వామి దేవాలయానికి రూ.30 లక్షలు, మల్లంపల్లిలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 లక్షలు,ములుగు పట్టణంలోని నాగేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, రామాలయానికి రూ.10 లక్షలు మంజురు అయినట్లు తెలిపారు.అధికారులు త్వరలో టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు అప్పగించనున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్ తెలిపారు .

## కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలబడే ప్రభుత్వం...

### రైతు రాజుగా భావించి వారి కష్టసమయంలో ముందుండి నడిపించే నాయకుడు చంద్రబాబు...

### నేడు ప్రపంచ రైతన్నల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి. తనయులుఎన్ రాకేష్ రెడ్డి..



కౌతాళం మండల( భారత్ రిపోర్టర్):సొసైటీ బ్యాంకు ఛైర్మన్లు వెంకటపతిరాజు,మారెప్ప,మాజీ ఎంపీటీసీ సౌద్రి బసవరాజు యువ నాయకులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు కౌతాళం తెదేపా కార్యాలయం నందు ప్రపంచ రైతన్నల దినోత్సవ వేడుకలు రైతన్నలు కార్యకర్తలు మధ్య జరుపుకోవడం జరిగినది. కూటమి ప్రభుత్వం రైతన్నల పట్ల ఎంతో కృషి చేస్తోందని,వారిని ఆదుకోవడానికి ప్రతి యేటా 20 వేల రూపాయలు అందిస్తుందని విడతల వారిగా రేపు కేంద్రం ఇచ్చే 2వేలతో మా రాష్ట్ర ప్రభుత్వం 5వేలతో కలిసి 7 వేల రూపాయలు అందిస్తామని, రైతన్నలు పండించిన పంటకు మద్దతు ధర అందిస్తుందని,కూటమి ప్రభుత్వంలో రైతన్నలు సంతోషంగా ఉన్నారని,గత ప్రభుత్వంలో రైతన్నలను గాలికి వదిలేశారని, ఆత్మహత్యలు చేసుకున్నారని,కూటమి ప్రభుత్వం రైతన్నల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం. టియూడబ్ల్యూజే- ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్.



వీపనగండ్ల ( భారత్ రిపోర్టర్):జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది మధుగౌడ్ అన్నారు. కొల్లాపూర్ లో టియూ డబ్ల్యూజే- ఐజేయు తాలూకా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టు సమస్యలు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వంటి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి



చేస్తామన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టుల సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా త్వరలోనే ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు సాగుతామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టియూడబ్ల్యూజే -ఐజియు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఆయన అన్నారు. అలాగే ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు కచ్చితంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో సత్వరమే నిర్ణయం తీసుకుని సానుకూలంగా స్పందించి ప్రతి జర్నలిస్టుకు ఆక్రియేటేషన్ కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల విషయంలో ఎవరూ కూడా అధైర్య పడవద్దని అర్హత కలిగిన జర్నలిస్టులను గుర్తించి త్వరలోనే మంత్రి సమక్షంలో జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అర్హత కలిగిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టియుడబ్ల్యూజే- ఐజేయు ఆధ్వర్యంలో కృషిచేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు ప్రతి విలేకరి సహకరించి టియుడబ్ల్యూజే- ఐజేయు తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్ళేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించేలా మన యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు టి యు డబ్ల్యూ జే ఐ జేయు ఆధ్వర్యంలో ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈనెల 8న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేసేందుకు నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్, రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, తాలూకా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, కార్యదర్శి వెంకటస్వామి,సీనియర్ నాయకులు చీకిరాల పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన సేవ చేస్తేనే చక్కని గుర్తింపు - లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ

నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: సమాజంలో ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వారి అవసరాలు తీర్చడమే లక్షంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల వ్యయం తో జ్ఞానసరస్వతి దేవాలయం లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆలయం శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి పై ఉండడం, ఆలయానికి అనుబంధం గా అనాథ బాలురను చేరదీసి వారిని సంరక్షిస్తున్న బాల కల్యాణ ఆశ్రమం ఉండడం, కమిటీ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమమునకు చేయూతగా నీటి అవసరం గుర్తించి కమిటీ సభ్యుల కోరిక మేరకు క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షులందరి సహాయంతో లక్షరూపాయలు ప్రోగుచేసి ఈ శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత అధ్యక్షులు రాధారెడ్డి పదవీ కాలం ఈరోజు అనగా జూన్ 30వ తేది తో అయిపోవడం, అధ్యక్షులు గా చివరి రోజును లక్ష్య రూపాయల వ్యయం తో ఒక పెర్మనెంట్ ప్రాజెక్ట్ తో ముగింపు చేయడం అభినందనీయమని రాధా రెడ్డి ని అభినందించారు. ఈ కార్యమానికి ఆర్థికంగా సహకరించిన దాతలను క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు. అందరికీ ఉపయోగ పడే చక్కని సేవా కార్యక్రమానికి నాయకత్వంవహించి సభ్యులతో డబ్బులు సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఆలయ నిర్వాహకులు క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో అధ్యక్షులు రాధా రెడ్డి తో పాటు కార్యదర్శి వాస లక్ష్మి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, కాబినెట్ సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి, వాస రాఘవేందర్, రామ చంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి శైలజ, లక్ష్మి, రజని, స్వరూప, భాగ్యలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆకారపు

# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉంగుటూరు నియోజకవర్గంలో ఈదురు గాలులకు ఉంగుటూరులోని ఎర్రమళ్ళ 33 కివి లైన్ సబ్ స్టేషన్ వెనుక నాలుగు విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో పెద్ద తాడేపల్లి నుంచి ఉంగుటూరు సబ్ స్టేషన్ కు వచ్చే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నారాయణపురం ఏఈ శ్రీరామ్ పర్యవేక్షణలో సంబంధిత లైన్ మేన్లు విద్యుత్ సిబ్బంది పనులను యుద్ధ ప్రాతిపదికన చేయడం జరుగుతుంది. కురిసినటువంటి భారీ వర్షాల వలన రోడ్లు మునిగాయి.

# బాల సదనాన్నిసందర్శించిన జిల్లా కలెక్టర్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:: జిల్లా కేంద్రంలోనిసుభా ష్ రోడ్ లో గల బాల సదనాన్ని మం గళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నా యక్ సందర్శించారు. స దనంలో మొత్తం ఎంత మందిచిన్నా రులు ఉన్నారని అక్కడి సిబ్బందిని ఆమె అడిగితెలుసుకున్నారు.చిన్నా రుల స్టడీ అవర్‌ను పర్యవేక్షించారు. ఎవరెవరు ఏ,ఏ తరగతిలో చదువు తున్నారని చిన్నారులను అడిగి, వా రి బోధన పటిమను



పరిశీలించారు. ఓ చిన్నారి వేసిన యోగా సనాలను ఆమె అభినందించారు. అందరూ బాగా చదువు కుని భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచిం చారు.అలాగే సదనం లోని వంట గ దిని పరిశీలించిన కలెక్టర్ మోను ప్ర కారం భోజనాన్ని అందించాలని సి బ్బంది కి సూచించారు. చిన్నారుల సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చ వద్దన్నారు.సదనంలో ఏమైన స మస్యలు ఉంటే తనదృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని తెలిపారు.

# రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

### సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం పై విజ్ఞాపన పత్రం సమర్పణరెవెన్యూశాఖ మంత్రిని కలిసి సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం కొరకు విజ్ఞాపన పత్రం సమర్పణసానుకూలంగా స్పందించిన మంత్రి



వనపర్తి జిల్లా ప్రతినిధి ( భారత్ రిపోర్టర్):వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రత్యేకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయా నూతన భవన నిర్మాణం పై విజ్ఞాపన సమర్పించడంతో సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే భవన నిర్మాణాలకు సంబంధించిన జీవో విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారుఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవిలకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి




ఎన్టీఆర్ జిల్లా:( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మైలవరం నియోజకవర్గం, మండలం, వెల్వడం గ్రామంలో గుంతలతో చెరువుని తలపిస్తున్న ప్రధాన రహదారి. కూటమి నేతలకి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో రోడ్డు దుస్థితిని చూపిస్తూ బ్యానర్ కట్టి గ్రామస్తులు నిరసన తెలిపారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరడం జరిగింది. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు పథకాలు అందిస్తున్నటువంటి ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి రహదారి బాగో లేకపోవడం వల్ల నిరసన తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేసిన.. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





పోలవరం జులై 1 (భారత్ రిపోర్టర్)పోలవరం మండలం చేగొండ పల్లి గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి సోమన్ పల్లి ఇసుక క్వారీలో అక్రమాలు: లారీ డ్రైవర్లు

### ఇసుక లారీ డ్రైవర్ల నిరసన



మంథని, జులై 01, భారత్ రిపోర్టర్: పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలోని ఇసుక క్వారిలో అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా లోడింగ్ చేస్తున్నట్లు లారీ డ్రైవర్లు మంగళవారం నడి రోడ్డుపై నిరసన చేపట్టారు.గత వారం రోజులుగా సీరియల్లో ఉన్న లారీలను పక్కనపెట్టి దొడ్డిదారి గుండా వచ్చే లారీలను లోడ్ చేసి పంపుతున్నారని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు.వరుసలో ఉన్న లారీలు వచ్చి నాలుగు రోజులు అవుతుందని నీళ్లకు, తిండికి చాలా ఇబ్బందిగా ఉన్నదని లారీ డ్రైవర్లు చెబుతున్నారు. అప్పుడే వచ్చిన లారీలు లోడుతో వెళ్ళిపోవడం నాలుగు రోజులు ఉన్నా లారీలకు మాత్రం ఫలితం లేదని లారీ




డ్రైవర్లు వాపోతున్నారు. క్వారీ ఇంచార్జీలు భారీ మొత్తం వసూలు చేస్తూ.. వరుసలో ఉన్న లారీలను వదిలేసి గుట్టు చప్పుడు కాకుండా అడ్డ దారిలో వచ్చే లారీలకు అధిక లోడ్ లు చేసి పంపిస్తున్నట్లు ఆరోపించారు. ఇదే విషయంలో సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదని లారీ డ్రైవర్లు తెలిపారు. అయితే కిలోమీటర్ల మేర ఉన్న ఇసుక లారీల వరుస దానికి తోడు లారీ డ్రైవర్ల ఆందోళనతో మంథని - కాటారం వెళ్లే రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. రహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తి రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పలుమార్లు రోడ్డు పైకి అడ్డగోలుగా నిలిపిన లారీల వరుస వల్ల ఇబ్బంది పడిన ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లారీ డ్రైవర్ల సమస్యతో ప్రయాణికులు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రెండులక్షల రుణమాఫీ చేయాలని రైతులందరూ ఏవో కి వినతి పత్రం సమర్పించారు




నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:: సి పి ఎం నాయకులు జోషి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీచే యాలని కోరారు.ఇప్పటికేకొంతమం దికి రైతులకు రుణమాఫీ వచ్చినఇం కా చాలా మందికి పూర్తిగా జరగ లే దు.రుణమాఫీ కానీ రైతులకు వెంట నే మాఫీ




చేయాలని అన్నారు.2 లక్ష ల పైగా ఉన్నవాళ్లకు రెండు లక్షల వ రకు రుణమాఫీ చేసి, మిగిలిన రైతు లను కట్టమని చెప్తే వారు కట్టుకోవ డానికి సిద్ధం గా ఉన్నారని తెలియ జేశారు ఈ కార్యక్రమంలోరాధాకృష్ణ మాణిక్యప్పగౌడ్,బోయిని రాములు, వీరన్న,హనుమంతు, తదితర రైతు లు పాల్గొన్నారు.

# పినకడిమిలో పర్యటించిన ఎమ్మెల్యే



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దెందులూరు నియోజకవర్గం, పినకడిమి గ్రామంలో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు అందజేశారు. రోడ్లు డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా పరిశీలించి అభివృద్ధి పనులకు వెంటనే శ్రీకారం చుట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో కొంత సమయం ఎమ్మెల్యే ముచ్చటించారు.

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు దివ్యాంగులకు అందజేసిన...

# ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు





పోలవరం జులై 1 (భారత్ రిపోర్టర్)పోలవరం మండల పంచాయతీ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను కార్యక్రమంలో మంగళవారం ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. వితంతువులకు, వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వీఆర్వో , కూటమి నాయకులు పాల్గొన్నారు.

విశ్వనాధం, దొడ్ల నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.

# బడా సంస్థలతో స్వర్ణకారుల పొట్ట కొట్టొద్దు - స్వర్ణకారసంఘం

బడా సంస్థలకు గ్రామీణ ప్రాంతాలలో సైతం అనుమతులు ఇచ్చి స్వర్ణకారుల పొట్టలు కొట్టవద్దని స్వర్ణకార సహకార సంఘం సభ్యులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మలబార్ గోల్డ్ సంస్థ ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కులవృత్తులపై ఆధారపడే మమ్మల్ని ఇలాంటి బడ కార్పొరేట్ సంస్థలు వచ్చి చాలామంది స్వర్ణకారులు జీవనోపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇట్టి కార్పొరేట్ సంస్థను మూసివేయాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు రవీంద్రాచారి, నాగర్ కర్నూల్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు ప్రతాప్ చారి, ప్రధాన కార్యదర్శి బోమ్మోజు రాజు చారి, ఉపాధ్యక్షులు కొన్నాల శ్రీనివాసాచారి, దొంతోజు శేఖర్ ఆచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరోజు వేణు చారి, అశోక్ ఆచారి, వరప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా సభలు

## , ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డి.జానకి

):పాలమూరు జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జూలై 1 నుండి 31 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం మీడియాకు తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు

## భగవంతుడు జన్మనిస్తే పునర్జన్మనిచ్చేది వైద్యుడు... ప్రాణం కాపాడే పోరాట యోధులను

### సన్మానించుకోవడం గొప్పవరం... మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్....

భగవంతుడు జన్మనిస్తే ఆపద, ప్రాణాపాయ సమయంలో పునర్జన్మనిచ్చేది వైద్యుడిని మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం పేర్కొంది... వైద్యులు అందిస్తున్న నిస్వార్థ అంకిత భావానికి ప్రతి ప్రాణం కాపాడేందుకు పోరాడే యోధులను డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఆవీన్ సనార్ వాస్కులర్ సర్జన్ ను, మరియు సీనియర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ జాజును మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ యజ్ఞ డి ఎం ఎస్ మరియు మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వైద్యులు వైద్య సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. భగవంతుడు మనిషికి జన్మనిస్తే ఆపద సమయంలో ప్రాణాపాయ స్థితిలో నిస్వార్ధంగా అంకితభావంగా ప్రతి ప్రాణం కాపాడేందుకు కత్తి చేతులు పట్టుకుని ప్రాణాలు కాపాడేందుకు పోరాటి యోధులు వైద్యులు అని కొనియాడారు... అది కేవలం ఆపరేషన్ కాదు భగవంతుడు ప్రాణాన్ని కాపాడేందుకు మరో అవకాశం వైద్యులకు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు.. వైద్యుల్ల త్యాగం కృషి వెలకట్టలేనిదని వారు చెప్పారు.. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ తరపున ప్రతి వైద్యునికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, డాక్టర్ యజ్ఞ డిఎంఎస్ , సెంటర్ హెడ్ స్వామి, మెడికల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు...

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..


మంగళవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం పెయింటింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు గుడేల్లి రాజు ,జెల్లంపల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతు, కార్మిక హక్కులను కాలరాస్తూ

# ఉద్యోగుల నియామకాల కోసం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : తమ ఉద్యోగుల నియామకాల కోసం సుప్రీంకోర్టు రిజర్వేషన్లను ప్రతిపాదించింది. ఎస్సి, ఎస్టి తరగతులకు చెందిన సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు సుప్రీంకోర్టు మొదటిసారి అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ లైబ్రేరియన్స్, జూనియర్ కోర్టు అసిస్టెంట్స్ మరియు చాంబర్ అటెండెంట్స్ రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందనున్నారు. ఈ నిర్ణయాన్ని జూన్ 24న సుప్రీంకోర్టు ఉద్యోగులందరికీ జారీ చేసిన సర్క్యులర్‌లో తెలియజేశారు. రోస్టర్ లేదా రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు/ప్రాతినిధ్యాలు లేవనెత్తినట్లయితే, వారు వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కి తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది. ప్రసుత్తం అమలులో ఉన్న సర్క్యులర్ /రోస్టర్ ప్రకారం, సుప్రీంకోర్టులో ఉద్యోగులు 15 శాతం రిజర్వేషన్లు, ఎస్టి ఉద్యోగులు పదోన్నతుల్లో 7.5శాతం రిజర్వేషన్ పొందనున్నారు.

# సోమవారం ఇజ్రాయిల్ బాంబు దాడికి 95 మంది పాలస్తీనియన్లు మృతి




గాజా : గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకానికి ఎంతోమంది అమాయకులు బలవుతున్నారు. ఇప్పటికే వేలాది మంది ఇజ్రాయిల్ దాడులకు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా సోమవారం గాజాలోని కేఫ్, పాఠశాల, ఆహార సరఫరా పంపిణీ కేంద్రంపై ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 95 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. గాజాలో అక్సా ఆసుపత్రిపై జరిపిన దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. నిన్న జరిగిన దాడులు వల్ల గాజా నగరానికి ఉత్తర భూభాగంలోనే ఎక్కువమంది చనిపోయారు. ఉత్తర గాజానగరంలోని సముద్రతీరంలో ఉన్న కేఫ్ అల్-బకా కెఫెటేరియాపై ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడులకు 39 మంది మృతి చెందారు. డజన్ల మంది గాయాలపాలయ్యారు. మృతుల్లో జర్నలిస్టు ఇస్మాయిల్ అబూ హతాబ్ కూడా ఉన్నారు. ఇక కేఫ్‌కి వచ్చిన మహిళలు, చిన్నారులు కూడా మృతి చెందారు. 'ఇజ్రాయిల్ మమ్మల్ని బతకనివ్వదు. కేఫ్‌లో చిన్నారుల పుట్టనరోజులు కూడా జరుగుతున్నాయి. అలాంటి సమయంలోనే ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడి చిన్నపిల్లల్ని కూడా హతమార్చింది' అని దాడి జరిగిన సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి యాహ్యా షరీఫ్ అన్నారు.

# 'విహారయాత్ర'కు బయలుదేరిన సూపర్ ప్రీమియం ప్రధాని



న్యూఢిల్లీ : "తరచుగా ప్రయాణించే సూపర్ ప్రీమియమ్ ప్రధాని " ఐదు దేశాల 'విహారయాత్ర'కు బయలుదేరారని కాంగ్రెస్ ప్రధాని మోడీని ఎద్దేవా చేసింది. మణిపూర్ ఉద్రిక్తతలు, భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వాదనలు సహా నాలుగు అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ తప్పించుకుంటున్నారని మండిపడింది. ప్రధాని మోడీ నిర్ణయం వల్లే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో భారత్ తిరోగమనం ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన ఆరోపణల నుండి ప్రధాని పారిపోతున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. 'కష్టసమయంలోనూ కొందరు వ్యక్తులు ధైర్యంగా ముందుకు సాగుతారు. కానీ తప్పించుకునేందుకు "తరచుగా విదేశాలకు ప్రయాణించే" మన ప్రధాని 8 రోజుల విహార యాత్రకు బయలుదేరారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నాలుగు సమస్యల నుండి ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పట్టాలు తప్పినప్పటి నుండి, అక్కడి ప్రజలు సాధారణ జీవన పరిస్థితుల నుండి దూరమైనా ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రధాని మోడీ నిర్ణయాల కారణంగా భారత్ కొంత మేర నష్టాన్ని ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన వార్తలపై సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకు ప్రధానిమోడీ పారిపోతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమ్మిట్ పాల్గొనడంతో పాటు ఎనిమిదిరోజుల పర్యటనలో ప్రధాని మోడీ గనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, నమీబియాలను సందర్శించనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ(ఎంఇఎ) వెల్లడించింది.

# ఏపీ హైకోర్టులో వైఎస్ జగన్‌కు ఊరట!



**అమరావతి,:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్‌ను పోలీసులు విచారించకుండా.. న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుకు ఏజీ 2 వారాల గడువు కోరగా.. విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. దాంతో పోలీసులకు, కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటనకు వైఎస్ జగన్ వెళ్తుండగా.. వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ కారణంగానే సింగయ్య మృతి చెందాడని నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ జగన్‌తో పాటు పలువురు నేతలు క్వాష్ పిటిషన్లు వేశారు. వాటన్నింటిని హైకోర్టు విచారణ జరుపుతోంది. ఈరోజు కేసు విచారణపై తదుపరి చర్యలు నిలిపి వేస్తూ ఏపీ హైకోర్టు స్టే విధించింది. కేసు విచారణలో పురోగతి ఏం ఉందని న్యాయమూర్తి ఏజీని ప్రశ్నించింది.

# ప్రాజెక్టులతో పర్యావ'రణం'



విభిన్న సంస్కృతులు, కీలక పర్యావరణ వ్యవస్థలతో జీవవైవిధ్య హాట్ స్పాట్ ఈశాన్య భారతం. వనరుల దోపిడీకి నెలవుగా మారింది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపదను ఉపయోగించుకునే యత్నాలు చేస్తున్నాయి. అసోంలోని గౌహతి సమీపంలో సోనాపూర్‌లో జరిగిన రెండో జియాలజీ, మైనింగ్ శాఖ మంత్రుల సమావేశంలో ఇదే అంశం ప్రధాన చర్చనీయాంశం అయింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఖనిజ సంపన్న భూమిని గుర్తించింది. దీనివల్ల దాదాపు 3 వేల విభిన్న గనులు ఉపయోగంలోకి వస్తాయి. అదే సమయంలో సిక్కింలోని తీస్తా, అరుణాచల్ ప్రదేశ్ లోని సియాంగ్ వంటి నదులపై భారీ ఎత్తున డామ్‌లు, జలవిద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేందుకు పెద్ద ఇంధన కంపెనీలు, ప్రభుత్వ రంగంలోని నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్ఇఇపిసిఒ) వంటి సంస్థలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వాలు చొరవతో ఆర్థికాభివృద్ధికి హామీ ఇస్తున్నా, తీవ్రమైన పర్యావరణ, సామాజిక ముప్పు పొంచి ఉంది. ఈశాన్య భారతం పర్యావరణ సమతుల్యత, వ్యవసాయ ఉత్పాదకత, టూరిజం, మొత్తం సుస్థిరతకు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి. పరిఢవిల్లుతున్న ఖనిజాలు, వాగ్దానాలు, ప్రమాదాలు ఈశాన్య ప్రాంతంలో సున్నపురాయి, బొగ్గు, చమురు వంటి ముఖ్యమైన ఖనిజ సంపద ఉంది. మైనింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వాలు, చమురు అన్వేషణ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు)లో ప్రయత్నిస్తున్నాయని కేంద్ర గనుల శాఖమంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జిఎస్ఐ సాగిస్తున్న పరిశోధనలు ఈ ప్రాంతాన్ని మైనింగ్ హబ్‌గా మారుస్తుందని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు అన్నారు. అసోంలోని దిమా హసావో జిల్లాలోని ఉమ్రాంగ్సో ప్రాంతంలో ఏడు సున్నపురాయి బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. ఇప్పటికే ఐదు బ్లాక్‌ల వేలం పూర్తయింది. మిగిలిన రెండు బ్లాక్‌లను 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలం నాటినుంచి ఈశాన్య భారతంలో వనరుల దోపిడీ సాగుతోంది. అప్పట్లోనే చమురు అన్వేషణ, వనరుల వెలికితీత సాగింది. భారతదేశం చమురు, ఖనిజ ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతున్నప్పటికీ స్థానిక ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడడం లేదు. అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాలకు ఈ ఖనిజ సంపదవల్ల వస్తున్న సంపద, ఆదాయం తక్కువ. ఈ ప్రాంతంలో మైనింగ్‌ను క్రమబద్ధీకరించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణనష్టం అవుతోంది. పర్యావరణ వ్యవస్థ కూడా క్షీణిస్తోంది. అసోంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో ర్యాట్ -హోల్ బొగ్గు తవ్వకాలవల్ల ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రాణ నష్టం అందుకు ఉదాహరణ. చెట్ల నరికివేత, అటవీ నిర్మూలన, కొండలు యథేచ్ఛగా తవ్వివేయడం, చిత్తడి నేలల నాశనం కారణంగా ఈ ప్రాంతంలో తరచు కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతోంది. పెద్ద ఎత్తున మైనింగ్ వల్ల పర్యావరణానికి, ఈ ప్రాంత సుస్థిరతకు ప్రమాదకరంగా పరిణమించేలా ఉంది. ఒకపక్క ఖనిజాల తవ్వకం, మరో పక్క జలవిద్యుత్ ఈశాన్య ప్రాంతం బిజీగా చేసింది. సిక్కింలోని తీస్తా, అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదులపై పెద్ద ఆనకట్టలను నిర్మిస్తున్నారు. పెద్ద ఇంధన కంపనీలు, ప్రభుత్వ రంగ ఎన్ఇఇపిసిఒ ఈ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి. వాటిలో 2,000 మెగావాట్ల సుబన్సరి దిగువ జలవిద్యుత్ ప్రాజెక్టు, సియాంగ్ ఎగువన బహుళార్థ సాధక ప్రాజెక్టు ఉన్నాయి. 520 మెగావాట్ల తీస్తా స్టేజ్ 5 ప్రాజెక్టు ప్రతిపాదనను ఈ మధ్య రద్దు చేశారు. ఈ ప్రాంతంలోని నదులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇంధనం, ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనలు చేశారు. కానీ, ఇవి పర్యావరణానికి గణనీయంగా ముప్పుగా మారాయి. సామాజికంగా చాలా నష్టాన్ని తెస్తాయి. ఆనకట్టల నిర్మాణం నదీప్రాంత పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తుంది. అడవులు, వ్యవసాయ భూములను ముంచెత్తుతాయి. స్థానిక ప్రజలు స్థానభ్రంశం పొందుతారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాంగ్ నది అక్కడి ఆదివాసులు, గిరిజన తెగలకు జీవనాడి. ప్రతిపాదనలో ఉన్న మెగా ఆనకట్టలవల్ల ముప్పును ఎదుర్కొంటున్నారు. ఆనకట్టలు నీటి ప్రవాహాన్ని మార్చగలవు జీవవైవిధ్యాన్నీ నాశనం చేయగలవు. ఇప్పటికే భూకంపాలకు గురయ్యే ప్రాంతంలో భూకంప ప్రమాదాలను మరింత పెంచుతాయి. సిక్కింలోని తీస్తా నది ఒకప్పుడు సహజమైన నీటి వనరు. దానిపైన భారీ ప్రాజెక్టులు వచ్చాయి. తీస్తా స్టేజ్ 3, 4 వంటి ప్రాజెక్టులవల్ల నదీ గర్భం క్షీణించింది ప్రవాహ వేగం తగ్గింది. కొండచరియలు విరిగిపడే ప్రమాదాలను పెంచేందుకు తోడ్పడింది. 2013లో సిక్కింలోని తీస్తా డ్యామ్ తెగిపోవడంతో వరదలు సంభవించి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటన ఈ ప్రాంతం ఇలాంటి ప్రాజెక్టులకు ఎంత దుర్బలంగా ఉంటుందో తెలుపుతోంది. ఎన్ఇఇపిసిఒ ప్రమేయం, రాష్ట్రం పర్యావరణ పరిరక్షణ చర్యల కన్నా పవర్ ఉత్పత్తికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రాజెక్టుల ప్లానింగ్ లోపాలవల్ల ఆనకట్టల దిగువ వరదలకు, నేలకోత మత్స్య సంపద నష్టానికి దారితీస్తున్నాయి. ప్రజల వ్యవసాయం, జీవనోపాధిపైన ప్రభావం చూపాయి. తీస్తా వంటి నదులపై బహుళ ఆనకట్టల కారణంగా సిక్కింలో కీలకమైన పర్యావరణాన్ని దెబ్బతీసింది. ప్రాజెక్టులతో సుందరమైన ప్రకృతి దృశ్యాలు కనుమరుగయ్యాయి. కార్పొరేట్ దిగ్గజాల మద్దతుతో బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు ప్రాజెక్టుల మంజూరుపైనే తప్ప స్థానిక ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణను పట్టించుకోవడం లేదని, లాభాలు, జాతీయ ఇంధన లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని పర్యావరణ నిపుణులు వాదిస్తున్నారు. ఈశాన్యంలోని కొండ ప్రాంతాలు, భూకంపాలుకు నెలవు. ఇక్కడి దట్టమైన అటవీప్రాంతం కీలకమైనది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలలో కొండచరియలు విరిగి పడే ముప్పు ఉంది. మైనింగ్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకోసం అటవీ నిర్మూలన, కొండలను తవ్వివేయడం వల్ల, చిత్తడి నేలలను చదునుచేయడం వల్ల పర్యావరణ సమస్య మరింత హెచ్చుతుంది. ఆనకట్టల వల్ల నదీ తీరాలు మార్పునకు లోనై, ఆకస్మికంగా ప్రవాహాలు పెరిగే ప్రమాదం మరింత హెచ్చుతుంది. వీటి వల్ల కొండచరియలు విరిగిపడడం, వరదలకు దారితీస్తుంది. వరద నియంత్రణ, జీవవైరుధ్యానికి కీలకమైన ఈ ప్రాంతంలో భూములు ఆక్రణలకు గురవుతాయి. ఫలితంగా పర్యావరణ ప్రమాదాలు హెచ్చుతాయి. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఈశాన్య ప్రాంత ఖనిజ, జలవిద్యుత్ సామర్థ్యం ఆర్థిక వృద్ధిని నడిపించగలదు. మైనింగ్, ఆనకట్టల నిర్మాణాల్లో ప్రమాదాలను అరికట్టేందుకు కఠినమైన నిబంధనలు అనుసరించడం, పర్యావరణ ప్రభావం అంచనా సమాజ ప్రమేయం చాలా అవసరం. మైనింగ్ విషయంలో శాస్త్రీయ పద్ధతులనే అనుసరించాలి. ర్యాట్ హోల్ మైనింగ్ కార్యకలాపాలను నిషేధించాలి. ఆనకట్టలు ప్రాజెక్టులు పర్యావరణానికి అంతరాయాన్ని తగ్గించడానికి, చిన్న, నదీ ప్రవాహాల వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు స్థానిక వనరుల వల్ల నేరుగా ప్రయోజనం పొందేలా చూడాలి. పర్యాటకం, సేంద్రీయ వ్యవసాయం, పునర్వినియోగ ఇంధన ప్రత్యామ్నాయాలు, సౌరశక్తి, సూక్ష్మ- జలవిద్యుత్ ప్రాజెక్టులువంటి పెట్టుబడి పెట్టాలి. ఈ ప్రాంతంలోని చిత్తడి నేలలు, అడవులు, నదులను సంరక్షించడం, పర్యావరణ పరంగానే కాక ఆర్థిక అవసరం కాదు. దీనివల్ల వ్యవసాయం, టూరిజం, సాంస్కృతిక వారసత్వానికి మద్దతు లభిస్తుంది. ఈశాన్య ప్రాంతం ఒక కీలక దశలో ఉంది. ఈ ప్రాంతంలో ఖనిజసంపద, జలవిద్యుత్ సామర్థ్యం అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. కానీ, మైనింగ్, మెగా- డ్యామ్‌ల ద్వారా జరుగుతున్న దోపిడీ ప్రస్తుత పరిణాలు ఈశాన్య ప్రాంతాన్ని పర్యావరణపరంగా, సామాజిక పరంగా విపత్తు ప్రాంతంగా మార్చే ప్రమాదం ఉంది. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు, బడా ఇంధన సంస్థలతో కలిసి చమురు వెలికితీత, మైనింగ్‌పరమైన వివాదాల వంటి గత తప్పులనుంచి గుణపాఠం నేర్చుకోవాలి. స్వల్పకాలిక లాభాల కంటే, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్ ఆర్థిక ఆకాంక్షలను సమతుల్యంచేయడం, దాని పర్యావరణ సాంస్కృతిక ప్రత్యేకతను కాపాడుకోవడంపై ఆధారపడి ఉంది. బాధ్యతాయుతమైన పాలన సమగ్ర అభివృద్ధి ద్వారా మాత్రమే ఈ ప్రాంతం పురోగతికి నమూనాగా ఉద్భవించగలదు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ అసమ్మతి!



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం. మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది. డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# నష్టాల మామిడి



ధాన్యం, మిర్చి, పొగాకు, అరటి, కోకో, పామాయిల్, కాఫీ, జీడి తాజాగా మామిడి రైతులూ ఆ వరుసలో చేరిపోయారు. పండించిన మామిడి కాయలకు కనీస ధర లేక ఎక్కడ అమ్ముకోవాలో తెలీక ప్రభుత్వ భరోసా కరువై గగ్గోలు పెడుతున్నారు. కన్నబిడ్డల్లా తమ చేతులతో పెంచుకున్న తోటలను నరికేస్తున్న దైన్యం మామిడి రైతులది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటువంటి విపత్కర దృశ్యాలు సాగు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మామిడిని పండ్లల్లో రారాజుగా పిలుస్తారు. అటువంటి మామిడిని సాగు చేసిన రైతు పుట్టెడు కష్టాల్లో కూరుకుపోవడం ఘోర వైపరీత్యం. ఎప్పటి నుంచో చిత్తూరు ప్రాంతం మామిడి సాగుకు ప్రసిద్ధి. తోతాపురి రకం విస్తారంగా సాగవుతుంది. ఎరువులు, పురుగు మందులు, కోత, రవాణా అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రైతు తక్కువలో తక్కువ పాతిక ముప్పై వేల ఖర్చు వస్తుంది. ఎకరాకు కనీస దిగుబడి పది టన్నులు. కాగా రైతుకు కిలో రూ.3 కూడా రావట్లేదు. చాలా వరకు ఒకటి రెండు రూపాయలకే కొంటున్నారు. ఇంతలా ధర పతనమైన పక్షంలో రైతుకు కన్నీరు తప్ప మరేం మిగులుతుంది? ఆ ఆక్రందనలో పుట్టిందే చెట్ల నరికివేత గోస! రైతుల ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి మామిడి గుజ్జు ఫ్యాక్టరీలు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని, సర్కారు రాయితీ కలుపుకుంటే 12 అవుతుందని లెక్కలు చెప్పింది. సర్కార్ చెప్పిన ధరకు కొనే నాథుడు లేడు. తమ ధర తమదేనని ఫ్యాక్టరీలు మొరాయిస్తున్నాయి. తమ వద్ద గుజ్జు నిల్వలు పేరుకుపోయాయని పొగాకు కంపెనీలకుమల్లే వల్లె వేస్తున్నాయి. ఫ్యాక్టరీల వద్దకు రైతులు తీసుకొచ్చిన లోడ్‌లను రోజుల పర్యంతం అన్‌లోడ్ చేయకుండా నిలిపేస్తున్నాయి. లేదంటే తిప్పి పంపుతున్నాయి. కోసిన కాయలు చెడిపోతుండటంతో రైతుల ఆందోళన అధికమవుతోంది. మరోవైపు మండీలలోనూ ధర తక్కువగా ఉంది. గుజ్జు ఫ్యాక్టరీలకు తోలితే ప్రభుత్వ సబ్సిడీ అయినా వస్తుందని రైతులు అనివార్యంగా ఫ్యాక్టరీలను ఆశ్రయిస్తుండగా ఈ అవకాశాన్ని అవి తమ దోపిడీకి ఉపయోగపెట్టుకుంటున్నాయి. పల్ప్ పరిశ్రమలు మద్దతు ధర అమలు చేయకపోయినా, రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నా ప్రభుత్వానిది చోద్యమే. చిత్తూరు జిల్లాలో అతిపెద్ద జ్యూస్ ఫ్యాక్టరీ అధికార టిడిపికి చెందిన ముఖ్య నాయకుడిదేనన్నది బహిరంగ రహస్యం. ఆ ఫ్యాక్టరీ చేత కనీస మద్దతు ధర అమలు చేయిస్తే తతిమ్మా సంస్థలూ సర్దుకుంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాకాలో మామిడి రైతులు నష్టాలపాలవుతున్నా ప్రభుత్వం పల్ప్ సంస్థలపై చర్యలకు సిద్ధం కావడంలేదు. రాష్ట్రంలో మామిడి పంట 12 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. తోతాపురి సాగు ఎక్కువ కాగా చిత్తూరులోనే గరిష్టంగా ఆ రకం సాగవుతోంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు. సీజన్‌లో ధరలు తగ్గకుండా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. ఎప్పటికో కూసింత సబ్సిడీ ఇస్తామని, కనీస ధర ప్రకటించి, దాని అమలును పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం. మామిడి గుజ్జు దేశీయ వినియోగంతో పాటు విదేశాలకూ ఎగుమతవుతుంది. ఆ విధంగా ఫ్యాక్టరీలు లాభాలు పోగేసుకుంటాయి. రైతుల దగ్గరకొచ్చేసరికి ధర తగ్గిస్తున్నాయి. రాష్ట్రంలో టెక్నాలజీతో వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామంటూ టిడిపి కూటమి ప్రభుత్వం 'విజన్ 2047'ను ఆవిష్కరించింది. ధాన్యం వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆదాయం వచ్చే తోటలు పెంచమంటోంది. గ్రోత్ ఇంజన్ పంటలుగా పేర్కొన్న పామాయిల్, కోకో వంటి పంటలకు ధర కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. ఐ.టి, ఎ.ఐ, విజిలెన్స్ ఏమయ్యాయో తెలీదు. మామిడి రైతుకు తాను ప్రకటించిన కనీస ధర కిలో రూ.12 దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే మామిడి రైతుల ఆత్మహత్యలనూ రాష్ట్రం చూడాల్సి వస్తుంది. పొగాకు, పసుపు, మిర్చికి మల్లే మామిడికీ బోర్డు నెలకొల్పి రైతులను ఆదుకోవాలన్న డిమాండ్ సహేతుకమైనది. దానిపై ప్రభుత్వం ఆలోచించాలి.

Editor,Printer,Publisher,Owner By:Kotlapalli Fouziya,Printed At by M/s Fouziya Publication,Door No:26-4-1273/3,Melapuram,Hindupur.Sri Sathya Sai district, Andrapradesh - 515201, bharathreporter@gmail.com,Cell: 9059679786 RNI No.APTEL/ 2023/88573.